# పత్రికా ప్రకటన

06.12.2021

ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వర్శిటీ శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో ఎస్సి, ఎస్టి సెల్ ఆధ్వర్యంలో వర్ధంతి సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలతో పాటు వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు అంబేద్కర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... 1891లో అంబేద్కర్ జన్మించారని.. ఈ కాలం ఒక విచిత్రమైన కాలమని అనిపిస్తోందని అన్నారు. చాలా మంది మహా కవులు ఇంచుమించు ఇదే కాలంలో పుట్టారని.. జాషువా, రాయప్రోలు సుబ్బారావు, క్రిష్ణశాస్త్రి లాంటి చాలా పెద్ద వాళ్ళు ఉన్నారని అన్నారు. 1892 కాలంలో అప్పుడే గురజాడ కన్యాశుల్కం రాయనికి ఉపక్రమించాడని అన్నారు. ఆ దశాబ్దంలో పుట్టినటువంటి వారందరూ మహామహా మేధావులయ్యారని అన్నారు. అయితే వీళ్ళందరు ఒక ఎత్తైతే మహానుభావుడు, మహా విద్యావేత్త, రాజనీతి దురంధరుడు, ఆర్థిక శాస్త్రవేత్త భారత రాజ్యాంగాన్ని అపురూపంగా నిర్మించినటువంటి మహాజ్ఞాని డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, కుప్పుస్వామి అయ్యంగారు, ఆనందమూర్తి, బాబు రాజేంద్రప్రసాద్ లాంటి హేమాహేమీలు ఉన్నా వీరందరి కన్నా విలక్షణమైనటువంటి వ్యక్తి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయడానికి ఎన్నుకోవడం సువిశాలమైన భారతదేశానికే శుభపరిణామంగా చెప్పారు. ఎన్ని కులాలు, ఎన్ని మతాలు, ఎన్ని జాతులు, ఎన్ని వివక్షలు, ఎన్ని వైరుధ్యాలు, ఎంత అఘాధాలు, మానవ ప్రపంచాన్ని, మానవాళిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి రాజ్యాంగం రాయాలి, మనుషుల్ని ఎలా చూడాలని అని బేరీజు వేసుకుని రాజ్యాంగాన్ని సృష్టించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్‌కే దక్కిందన్నారు. ఒక మామూలు కుటుంబంలో 14వ సంతానంగా పుట్టిన అంబేద్కర్‌ను అపురూపంగా పెంచినా.. ఆయన సమాజంలో అనుభవించిన దు:ఖం, పొందినటువంటి అవమానాలు.. మంచినీళ్లు కూడా తాగడానికి వీలులేకుండా ముంతలను సైతం తాలక్కుంటే ఆ పసి హృదయం ఎన్ని ముక్కలయ్యుంటాయోనని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్వయం కృషితో ఎదిగి ఎదిగి భారతదేశానికి మొదటి న్యాయ శాఖామంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన వర్ధంతి రోజున ఆయన్ను భారతదేశం మొత్తం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ప్రత్యేక వక్తగా పాల్గొన్న ఏపి యూనివర్శిటీ సెంటర్ ఫర్ టీచింగ్ అండ్ లెర్నింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆచార్య కె.శ్యాముల్ జాన్సన్ వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ... మనదేశంలో అంబేద్కర్ చేసింది ఎస్సి, ఎస్టి, దళితులకు మాత్రమే కాకుండా దేశంలో మహిళలకు ఇన్ని చట్టాలు వచ్చాయంటే ఆయన చలవే అన్నారు. మనందరం కలిసి ఆయన విజన్‌ను మనం కొనసాగించాలని కోరారు. ఆ రోజుల్లో ప్రపంచంలోనే అతి పెద్ద పర్సనల్ లైబ్రరీ డా.బి.ఆర్.అంబేద్కర్ గారిదే అని అన్నారు. భారతదేశంలోని ప్రతి యువత, ప్రతి విద్యార్థి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకును ముందుకు సాగాలని కోరారు. యువతతో ముఖాముఖి చర్చలో పాల్గొంటూ ప్రతి విద్యార్థి చదువుకు ప్రాముఖ్యతను ఇచ్చి, బహుముఖంగా అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. తన సొంత ఖర్చులతో ద్రావిడ విశ్వవిద్యాలయం నుంచి మీరు సిఫారసు చేసిన విద్యార్థులకు పరిశోధనకు రూ.20 వేల వరకు ప్రతి నెలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్శిటీ ఎస్సి, ఎస్టి సెల్ కోఆర్డినేటర్ డా.వి.సరస్వతి, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్యూటర్ బాబు, పీఠాధిపతులు, శాఖాధిపతులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పి.ఆర్.ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


hp






VIP'S
PRESS


DRAVIDIAN UNIVE
Knowledge is Power

